'సంబంధానుభూతి మాసము' 15.06.2016

## భగవంతుడు నా పరమశిక్షకుడు

**1. స్వమానము –** నేను ఈశ్వరీయ విద్యార్థిని.

– స్వయంగా భగవంతుడు నన్ను చదివించడానికి రోజూ పరంధామం నుండి వస్తున్నారంటే నేను ఎంత భాగ్యవంతుడిని... మరి ఇంతటి ఉన్నతమైన చదువులో నేను ఎలాంటి సాకులైనా చెప్పగలనా...? ఈ చదువుతో నేను నరుడి నుండి నారాయణుడిగా తయారవుతున్నాను... నీచ–పాపి నుండి ఉన్నతునిగా–మహాన్‌గా తయారవుతున్నాను... మరి ఈ చదువు పట్ల నాకు ఎంత గౌరవం ఉండాలి... !!!

**2. యోగాభ్యాసం –**

1. వతనంలో బాప్‌దాదా సమ్ముఖంలో కూర్చుని మురళి వినడం...
2. నేను ఫరిశ్తాను... జ్ఞాన సాగరుడి నుండి జ్ఞానాన్ని ధారణ చేసి మొత్తం విశ్వ గ్లోబ్ పై జ్ఞాన వర్షాన్ని కురిపిస్తున్నాను...
3. నేను మాస్టర్ జ్ఞాన సూర్యుడను, జ్ఞాన సూర్యుడైన బాబాతో కలిసి మొత్తం ప్రపంచం నుండి అజ్ఞాన అంధకారాన్ని దూరం చేస్తున్నాను...
4. సందేశకుడినైన నేను గ్లోబ్ మధ్యలో స్థితి అయి జ్ఞాన శంఖ ధ్వని చేస్తున్నాను.. దీని ప్రతిధ్వని విశ్వం యొక్క మూల–మూలలకు చేరుకొని అజ్ఞాన నిద్రలో నిద్రిస్తున్న కుంభకర్ణులను మేల్కొల్పుతుంది...

**3. ధారణ - నియమితత, క్రమబద్ధత మరియు ఆజ్ఞాకారితనము**

– ఒక ఆదర్శ విద్యార్థి ఎప్పుడూ క్లాస్ మిస్ చెయ్యడు. అతడు సమయానికి కట్టుబడి ఉంటాడు. తన టీచర్‌కన్నా ముందే క్లాస్‌కు చేరుకుంటాడు మరియు శిక్షకుని ప్రతి ఆజ్ఞను పాటిస్తాడు. ఈ గుణమే అతడిని చరిత్రలో అమరునిగా చేస్తుంది.

**4. చింతన -**

– ఈశ్వరీయ విద్యార్థి విశేషతలేమిటి?

– ఈశ్వరీయ విద్యార్థి కర్తవ్యమేమిటి?

– ఒక ఆదర్శ విద్యార్థి ఊహా చిత్రాన్ని తయారుచెయ్యండి.

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! ప్రపంచంలో ఏ ఆత్మకూ లేక ధర్మాత్మకూ భగవంతుడినే శిక్షకునిగా పొందే భాగ్యం లేదు. మొత్తం కల్పంలో ఒక్క జన్మ చదువుతోనే అనేక జన్మల కోసం సర్వోన్నత పదవిని పొందే పరమాత్మ గ్యారంటీ ఉన్న భాగ్యశాలీ ఆత్మలం మనమే. ఎవరినైతే మొత్తం ప్రపంచం నమ్మకం లేకుండా క్రింద పడేసిందో, వారిని ఆ పరమ శిక్షకుడు మూడు కాలాల జ్ఞానమిచ్చి నమ్మకస్తునిగా తయారుచేసారు. ఇటువంటి పరమ శిక్షకునికి మనం ఎంత హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపాలి.